

2023 ని
పొదుపు తో
మొదలు పెడదామా?
VIJETHA
Fresh Healthy Living
నాణ్యత, విలువ, నమ్మకం కలగలిసిన గ్రోసరీ షాపింగ్ అనుభవం మీ విజేత లో!
CABBAGE
Vijetha Price ₹19 PER KG
CAULIFLOWER
Vijetha Price ₹19 PER PC
KADDU (BOTTLE GOURD)
Vijetha Price ₹24 PER KG
BRINJAL (LONG / ROUND BLACK)
Vijetha Price ₹26 PER KG
ONION RED
Vijetha Price ₹29 PER KG
CARROT
Vijetha Price ₹29 PER KG
SNAKE GOURD
Vijetha Price ₹34 PER KG
POTATO
Vijetha Price ₹39 PER KG
CARROT HALWA
Vijetha Price ₹44 PER KG
GREEN PEAS
Vijetha Price ₹44 PER KG
GREEN LEAFY (KOTHIMEERA/MENTHI/PALAKURA/PUDINA/THOTAKURA)
Vijetha Price ₹49 PER KG
LEMON
Vijetha Price ₹69 PER KG
GARLIC
Vijetha Price ₹79 PER KG
GINGER
Vijetha Price ₹79 PER KG
APPLE KASHMIR
Vijetha Price ₹99 PER KG
KAJU WHOLE ECONOMY 500G / BADAM DAL ECONOMY 500G
MRP ₹399 Vijetha Price ₹399 ONLY
BINGO MAD ANGLES CHEESE NACHOS 100G
MRP ₹50 Vijetha Offer BUY 1 GET 1 FREE
NIVEA BODY LOTION BODY MILK 600ML
MRP ₹625 Vijetha Offer ₹140 OFF ON MRP
VASELINE LOTION COCOA GLOW 600ML / DEEP MOISTURE 600ML
MRP ₹625/575 Vijetha Offer BUY 1 GET 1 FREE
PONDS MOISTURISING BODY LOTION 600ML
MRP ₹549 Vijetha Offer BUY 1 GET 1 FREE
PARACHUTE BODY LOTION 250ML (DEEP NOURISH /SOFT TOUCH)
MRP ₹225 Vijetha Offer BUY 1 GET 1 FREE
PONDS MOISTURISING BODY LOTION 600ML
MRP ₹549 Vijetha Offer BUY 1 GET 1 FREE
VASELINE LOTION DEEP MOISTURE 600ML
MRP ₹575 Vijetha Offer BUY 1 GET 1 FREE
VASELINE LOTION COCOA GLOW 600ML
MRP ₹625 Vijetha Offer BUY 1 GET 1 FREE
NIVEA BODY LOTION SMOOTH MILK 400ML
MRP ₹469 Vijetha Offer ₹50 OFF ON MRP
NIVEA CREAM 200ML
MRP ₹399 Vijetha Offer ₹120 OFF ON MRP
LAKME PEACH MILK MOISTURIZER 200ML
MRP ₹399 Vijetha Offer ₹100 OFF ON MRP
LAKME PEACH MILK SOFT CRÈME 100G
MRP ₹180 Vijetha Offer ₹45 OFF ON MRP
DOVE BODY LOTION 400ML (SELECTED)
Vijetha Offer ₹170 OFF ON MRP
SUNFEAST DARK FANTASY BOURBON 120G
MRP ₹35 Vijetha Offer BUY 1 GET 1 FREE
DOVE BEAUTY BATHING BAR CREAM 4*125G+1 FREE SET
MRP ₹472 Vijetha Offer ₹70 OFF ON MRP
HERITAGE PANEER 200G
MRP ₹120 Vijetha Offer ₹10 OFF ON MRP
BRU INSTANT COFFEE PWD 200G POUCH
MRP ₹400 Vijetha Offer ₹60 OFF ON MRP
HORLICKS CHOCOLATE 500G JAR
MRP ₹249 Vijetha Offer ₹40 OFF ON MRP
BINGO POTATO CHIPS SPRINKLED 100G (CHILLI / SALT)
MRP ₹50 Vijetha Offer ₹10 OFF ON MRP
SUNFEAST YUMFILLS WHOOPIE PIE 253G 12S PACK
MRP ₹170 Vijetha Offer BUY 1 GET 1 FREE
*Conditions Apply
OFFERS VALID ON 1st JANUARY 2023 ONLY
అరవై నిమిషాల్లో సరుకులు మీ ఇంటికి, ఇప్పుడే యాప్ డౌన్లోడ్ చేసుకోండి.
విజేత సూపర్‌మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ • విశాఖపట్నం • గుంటూరు • విజయవాడ • కాకినాడ • రాజమహేంద్రవరం
అడ్రస్: HO. 5-4/6, బాలాజి టవర్స్, చందానగర్, హైదరాబాద్ - 500 050
vijethasupermarkets
VijethaSuperMarketsPvtLtd
Customer Care: 040 - 2303 4165/4185 (10 AM - 5 PM) Email: customercare@vijetha.in
Google Play
App Store
SINCE 1999
In Customer Service

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ


పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హఫీజ్‌పేట్/గచ్చిబౌలి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలో సుమారు రూ.56 లక్షలతో నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. శనివారం గోకుల్ ప్లాట్స్‌లో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు, భిక్షపతినగర్‌లో రూ.26 లక్షలతో అండర్ గ్రౌండ్ పనులను కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం రాజశేఖర్, డీజీఎం నాగప్రియ, మేనేజర్ పూర్ణేశ్వరి, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, సాంబశివరావు, బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్‌లోని భిక్షపతినగర్‌లో సుమారు రూ.26 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, బస్తీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మిస్తామన్నారు. మురుగు కాలువల సమస్యలకు పైప్‌లైన్ నిర్మాణంతో పరిష్కారం అవుతుందన్నారు. ప్రతి డివిజన్‌లో ఒక కిలోమీటర్ మేర చొప్పున భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. నిత్యం డ్రైనేజీ సమస్యలు ఉన్నచోట తక్షణమే యూజీడీ పైప్‌లైన్‌ను వేస్తామన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతాప్రమాణాలతో చేపట్టాలని కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నారాయణ, మేనేజర్ యాదగిరి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, సయ్యద్ గౌస్, అశోక్, మహేష్, అంకా రావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే శేరిలింగంపల్లి అభివృద్ధి సాధ్యం


యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్న యోగానంద్ తదితరులు

శేరిలింగంపల్లి: బీజేపీతోనే శేరిలింగంపల్లి అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గజ్జల యోగానంద్ తెలిపారు. తారానగర్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాని నరేంద్రమోదీ వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు స్కిల్ ఇండియా ద్వారా అనేక కోర్సుల్లో శిక్షణ ఇప్పించారని గుర్తుచేశారు. వాటిని యువత సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. యువత శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు రాజుశెట్టి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సందీప్ ఆధ్వర్యంలో పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సాయికుమార్, వెంకట్, ప్రేమ్‌నంద్, సూరజ్, శేషు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆలిండియా క్రాఫ్ట్‌మేళా శనివారంతో ముగిసింది. చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులు విరివిగా కొనుగోలు చేస్తున్నారు. మేళాలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మంగళ, రాఘవరాజ్‌భట్ శిష్యబృందంచే కథక్ నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. స్మిత మాధవ్ శిష్యబృందంచే భరతనాట్య ప్రదర్శనను ప్రదర్శించారు. సెలవురోజు కావడంతో సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని మేళాను సందర్శించారు.

యువత ప్రజాతంత్ర భావాలను పెంపొందించుకోవాలి


జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐఎఫ్‌డీవై నాయకులు

మియాపూర్: యువత ప్రజాతంత్ర భావాలను పెంపొందించుకోవాలని ఏఐఎఫ్‌డీవై గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఏఐఎఫ్‌డీవై 23వ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు భర్తీ చేయాలని సాంప్రదాయ సాంస్కృతిక పేరుతో జరుగుతున్న మతోన్మాద దాడులను ఖండించండి అంటూ డిసెంబర్ 25 నుండి 31 వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ముజాఫర్ అహ్మద్‌నగర్‌లో ఏఐఎఫ్‌డీవై గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో పాలకవర్గాలు తమ స్వార్థం, ప్రయోజనాల కోసం యువతను పావులుగా వాడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ యువతుల విభాగం కన్వీనర్ ఎండీ సుల్తానా బేగం, దశరథ్, దానయ్య, రమేష్, తుకారాం, అనిల్, భాగ్యమ్మ, మురళి, రాణి, కన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మియాపూర్: హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, దీప్తిశ్రీనగర్, పీజేఆర్ రోడ్డులో అయ్యప్ప ఆలయం నుంచి చందానగర్ పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో సీఐ క్యాస్ట్రోకు ఫిర్యాదు చేశారు. అంతకుముందు చందానగర్ జాతీయ రహదారిపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవుళ్లను దూషించిన బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ వేయాలని, సహసభలో ఉన్న వారినిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవి, సత్యనారాయణ, రామచందర్, శ్రీనివాస్, రాఘవేందర్‌రావు, నాగుల్‌గౌడ్, తిరుమలేష్, ప్రభుచారి, సన్నిధానం స్వాములు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి: ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగండ్ల కమ్యూనిటీ హాల్, మార్తాండ నగర్‌లలో ముగ్గులు పోటీలను శనివారం నిర్వహించారు. పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. నిర్వాహకులు రామస్వామియాదవ్ మాట్లాడుతూ.. అపార్టుమెంట్‌లు పెరిగి ముగ్గులు వేయడం తగ్గిపోయిందని, భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించేందుకే రెండు సర్కిళ్ల పరిధిలోని 38 కాలనీల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా విజయలక్ష్మి, వరలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, ఉషారాణి, నజీర్‌బేగం, మీన, సంధ్యా, భవానీ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

పటాన్‌చెరు టౌన్: టీబీఈఎస్‌ఎస్ (తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం) రాష్ట్ర అధ్యక్షుడు పీపీ రాథోడ్ ఆధ్వర్యంలో జనవరి 7న పటాన్‌చెరులో నిర్వహించే రాష్ట్ర బంజారా కౌన్సిల్ సమావేశానికి హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర సంఘం సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మోహన్ సింగ్ ,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కాశీనాథ్ రాథోడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలపై శనివారం తెల్లాపూర్ లోని తెల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ స్వప్న, తెల్లాపూర్ సొసైటీ డైరెక్టర్లు గోపాల్ రెడ్డి, నవారి నాగిరెడ్డి, సునీల్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్యపురంలో అన్నమాన్నృత్యార్చన

మాదాపూర్: అన్నమయ్యపురంలో శనివారం నృత్యార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమాస్వరార్చనలో భాగంగా మానసానృత్య కళాశాల గురువు ప్రణవి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో సందర్శకులను అలరించారు. కళాకారులు ప్రణవి లయశ్రీ, మౌనిక, యుక్త, శాన్వి, సహస్ర, శ్రీవిద్య, సాధ్వి, లోహిత,శ్రీమయిలు పాల్గొని ప్రదర్శించారు. ఇందులో గణేశ పంచరత్న, మూసికవాహన, పలుకే బంగారమాయేరా, ముద్దుగారే యశోధ, గరుడ గమన, శివస్తోత్రం, విన్నపాలు, తిరువీధుల తదితర అంశాలను ప్రదర్శించారు.

నేటి 'సంత'

గచ్చిబౌలి: వారాంతపు సంత నిర్వహణలో భాగంగా శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఆదివారం తారానగర్, గుల్‌మోహర్‌పార్కుకాలనీ, నానక్‌రాంగూడ, మదీనాగూడ, గోకుల్‌ఫ్లాట్స్ పెద్ద చర్చి వద్ద నిర్వహిస్తారు.